**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ అంశములపై నిర్ణయము కొరకు**

**ది.23-12-2010 న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ, తేది: 22-12-2010. విజయవాడ నగరపాలక సంస్థ.

1/7 - ది.24-11-2010 న జరిగిన తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/8 - విజయవాడ నగరంలోని బీసెంట్ రోడ్డు, సిటీ ముఖ్య కూడలిగా వున్నది. సదరు రోడ్డులో అనేక రకాల వ్యాపారములకు ప్రసిద్ధి చెందినది మరియు రద్దీ సెంటర్‌గా వున్నది. సదరు బీసెంట్ రోడ్డులో ప్రతి సంవత్సరము వేరు వేరు పండుగలను నిర్వహించబడుచున్నది. బీసెంట్ రోడ్డును బందరు కాలువ వద్ద నుండి రైవస్ కాలువ వరకు ఆధునీకరణచేసి బాగుగా అభివృద్ధి చేయుటకు మరియు సందర్శకులకు సౌకర్యవంతంగా వుండే విధంగా చేయుటకు నిర్ణయించి, అందుకుగాను బీసెంట్ రోడ్డును బందరు కాలువ నుండి రైవస్ కాలువ వరకు ఈ క్రింద తెలిపిన విధంగా అభివృద్ధి చేయుటకు అవసరమయిన డిజైన్స్‌తో నివేధిక ఇచ్చుటకుగాను కన్సల్టెంట్‌ను నియమించుటకు ప్రతిపాదించడమైనది.

1. సదరు బీసెంట్ రోడ్డులో భూగర్భ డ్రైనేజి, నీటి సరఫరా, ఎలక్ట్రికల్ లైన్స్ ఏర్పాటు నిర్వహణ మరియు Pedestrian Project.
2. వివిధ క్రాస్ రోడ్లను ఎలివేట్ చేయుట.
3. సదరు రోడ్డులో ప్రకటనలు, మత సంబంధమైన కార్యకలాపాల నిర్వహణ / నియంత్రణ మొదలయినవి.
4. సదరు రోడ్డులో వున్న మార్కెట్స్‌లో రిఫ్రెష్‌మెంట్స్ ఏర్పాటు.
5. నగరపాలక సంస్థ స్వంత స్థలాల అభివృద్ధి Multy Level Car Parking Complex Night bazaar మొదలగునవి.
6. బందరు రోడ్డు మీద Foot Over Bridge రాఘువయ్య పార్కు వరకు అనుసంధానం.
7. Apsara Theatre వద్ద Chaina Bazar అభివృద్ధి.

కావున బీసెంట్ రోడ్డు అభివృద్ధికి తగిన సలహాలు, సూచనలు, డిజైన్స్ రూపొందించి ఇచ్చిన నివేధికను కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ కౌన్సిల్ వారి ముందుంచగా ది.24-11-2010 నెం .3 గల తీర్మానములో పరిశీలనార్థము వాయిదా వేయడమైనదని తీర్మానించియున్నారు.

ఆ తదుపరి జిల్లా కలెక్టరు మరియు స్పెషల్ ఆఫీసర్ గారు ది.15-12-2010న తనిఖీ చేసియున్నారు.

కావున పై ప్రతిపాదనపై కౌన్సిల్ వారి నిర్ణయము కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి5-103377 / 10).

3/9 - విజయవాడ నగరపాలక సంస్థ నందు మొత్తము 17 సూపరింటెండెంట్ పోస్టులు కలవు. శ్రీ డి.నరసింహరావు మరియు శ్రీమతి వి.నాగమణి, సూపరింటెండెంట్‌లు ది: 31.08.2010న పదవీ విరమణ చేసినందున రెండు సూపరింటెండెంటు పోస్టులు ఖాళీగా కలవు. కొన్ని సీనియర్ అసిస్టెంటు పోస్టులను సూపరింటెండెంట్ పోస్టులుగా అప్ గ్రేడ్ చేయుటకు ప్రపోజల్స్ పెండింగ్ లో కలవు. సూపరింటెండెంట్ పోస్టులను ఫీడర్ కేటగిరి అయిన సీనియర్ అసిస్టెంటుల నుండి భర్తీ చేయవలసివున్నది.

విజయవాడ నగరపాలక సంస్థ నందు కల 17 సూపరింటెండెంటు పోస్టు లందు ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి 3 పోస్టులు యస్.సి.కేటగిరి వారికి 1 పోస్టు యస్.టి.కేటగిరి వారికి రిజర్వు చేయవలసియున్నది. ప్రస్తుతం సూపరింటెండెంట్‌ల నందు యస్.సి కేటగిరి వారు ఒకరు మాత్రమే కలరు. యస్.టి కేటగిరి వారు ఎవరూ లేరు. ప్రస్తుతం ఇరువది ఒకటవ రోస్టర్ పాయింట్ వరకు సూపరింటెండెంట్ పోస్టులు భర్తీ ఆయినవి. అర్హాత కలిగిన వారు లేక యస్.టి.కేటగిరి చెందిన ఎనిమిదవ రోస్టర్ పాయింట్‌ను లోగడ భర్తీ చేసి యుండలేదు. సదరు పోస్టు భర్తీ కాక 3 సంవత్సరములు దాటినందున ఆ పాయింటును భర్తీచేయలేదు. ప్రస్తుతము 3 సంవత్సరముల సర్వీసు కలిగి పదోన్నతి పొందుటకు అర్హాత కలిగిన సీనియర్ అసిస్టెంటు లభ్యమైనందున సీనియారిటీ లిస్టు నందు 26వ వరుస సంఖ్య వద్దనున్న శ్రీమతి బి.లక్ష్మి, సీనియర్ అసిస్టెంటును యస్.టి.కేటగిరికి చెందిన 8వ పాయింటు వద్ద చూపడమైనది. సీనియారిటీ లిస్టు నందు 31వ వరుస సంఖ్య వద్ద నున్న శ్రీమతి యస్.విజయలక్ష్మి యస్.సి కేటగిరికి చెందిన మహిళా సీనియర్ అసిస్టెంటును రోస్టరు పాయింటు నెం.22 యస్.సి ఉమెన్ వద్ద చూపడమైనది. యస్.సి.కేటగిరికి చెందిన శ్రీ బి.రాజ్‌కుమార్, సీనియర్ అసిస్టెంటును రోస్టరు పాయింటు నెం.27 వద్ద చూపడమైనది. ఇందుతో నిబంధనలను అనుసరించి యస్.సి, యస్.టి వారికి కల్పించవలసిన ప్రాతినిధ్యము పూర్తి అయినది.

కావున యీ దిగువ పేర్కొనబడిన సీనియర్ అసిస్టెంటులను జి.ఓ.యం.యస్.నెం.5, ది.14.02.03 సాంఘిక సంక్షేమ శాఖ వారి ఉత్తర్వులననుసరించి యస్.సి., యస్.టి వారికి తగు ప్రాతినిధ్యము కల్పిస్తూ ప్యానలు నందు వుంచుచూ, సదరు ప్యానలును ఆమోదించుటకు కార్పొరేషను వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

| వరుస సంఖ్య | సీనియారిటీ లిస్టులో వరుస క్రమము | ఉద్యోగి పేరు | రిజర్వేషన్ కేటగిరి | రోస్టర్ పాయింట్ | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| 1 | 1 | శ్రీమతి వై. కృష్ణకుమారి | BC | | సర్వీసు స్కూల్స్‌కు మాత్రమే పరిమితము |
| 2 | 2 | శ్రీ పి.శేషగిరి రావు | BC-A | | ఎ.సి.బి.కేసు పెండింగ్‌లో కలదు. |
| 3 | 26 | శ్రీమతి బి.లక్ష్మి | ST | 8 | యస్.టి.కేటగిరి |
| 4 | 31 | శ్రీమతి యస్.విజయలక్ష్మి | SC | 22 | యస్.సి (మహిళలు) |
| 5 | 3 | శ్రీ యన్.వి.యస్.ప్రసాద్ | OC | 23 | ఓపెన్ కాంపిటీషన్ |
| 6 | 4 | శ్రీ యమ్.రాజ్ కుమార్ | BC | 24 | ఓపెన్ కాంపిటీషన్ |
| 7 | 5 | శ్రీ పి.రామ తీర్థ | OC | 25 | యస్.టి ప్రాతినిధ్యము సరిపోయినందున సీనియారిటీ పాటించడమైనది. |
| 8 | 6 | శ్రీ పి.సంపత్ కుమార్ | BC | 26 | ఓపెన్ కాంపిటీషన్ |
| 9 | 7 | శ్రీ బి.రాజ్ కుమార్ | SC | 27 | యస్.సి |
| 10 | 8 | శ్రీమతి పి.కళ్యాణి | OC | 28 | ఓపెన్ కాంపిటీషన్ |
| 11 | 9 | శ్రీ జె.నాగేంద్ర రావు | BC | 29 | ఓపెన్ కాంపిటీషన్ |
| 12 | 10 | శ్రీ సి. వెంకటేశ్వర రావు | BC | 30 | ఓపెన్ కాంపిటీషన్ |
| 13 | 11 | శ్రీ డి. వెంకటేశ్వరరావు | OC | 31 | ఓపెన్ కాంపిటీషన్ |
| 14 | 12 | శ్రీ.బి.శ్రీనివాస రావు | BC | 32 | ఓపెన్ కాంపిటీషన్ |
| 15 | 13 | శ్రీ. K.P.K.సంధ్య | SC | 33 | యస్.టి ప్రాతినిధ్యము సరిపోయి నందున సీనియారిటీ పాటించడమైనది. |
| 16 | 14 | శ్రీ.N.ఆశీర్వాదము | SC | 34 | ఓపెన్ కాంపిటీషన్ |

(ఆర్.సి.సి 1-38970/93)

4/10 - కమీషనరు ఆఫ్ డైరెక్టర్, (ప్రాజెక్టు డైరెక్టరు, RMSA) A.P., హైదరాబాద్ వారు ఈ దిగువ తెలిపిన మున్సిపల్ స్కూలు నందు క్లాస్ రూమ్స్ నిర్మించుటకు అడ్మినిస్ట్రేటివ్ అనుమతి పొందియున్నారు:

1) DSMCH School,
2) SMA Khuddus (U) High School,
3) Care & Share MCH School.

పై స్కూలు నందు క్లాస్ రూమ్స్ నిర్మించుటకు స్థలము సరిపడ లేనందున సదరు హైస్కూలుకు దగ్గర వున్న మున్సిపల్ స్కూల్సు నందు క్లాస్ రూమ్స్ నిర్మించుటకు అనుమతి ఇవ్వవలసినదిగా కమీషనర్ మరియు ప్రాజెక్టు డైరెక్టరు గారిని అనుమతి కోరటమైనది.

కావున పైన తెలిపిన హైస్కూల్సుకు తగిన స్థలము లేనందున, సదరు స్కూల్సుకు ఈ దిగువ తెలిపిన స్కూలు నందు అదనపు గదులు నిర్మించవలసియున్నది.

| | | |
|---|---|---|
| 1) | DSMCH School కు | మైలంపల్లి పోలీస్ ఎం.సి. ఎలిమెంటరీ స్కూలు. |
| 2) | SMA Khuddus (U) High School, భవానీపురం. | JDMMCH School, Vambay Colony. |
| 3) | Care & Share MCH School. | New Rajarajeswaripet నందు కేటాయించిన ఖాళీ స్థలము నందు. |

కావున అదనపు తరగతి గదులు నిర్మించుటకు కౌన్సిల్ వారి ముందుంచుచున్న ఆఫీసు సూచనను చదవటమైనది. (ఆర్.సి.K2-29005/05).

5/11- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధిలో రామలింగేశ్వరనగర్ నందు గల 10 MGD క్లియర్ వాటర్ సంప్-కమ్-పంప్ హౌస్ ది.19-09-2010 తేదీన హఠాత్తుగా కృంగి, అచ్చట గల 3 నెం.లు కిర్లోస్కర్ మేక్ 180 హెచ్.పి. పంపు సెట్లు, 900 ఎమ్.ఎమ్. డయామీటర్ పంపింగ్ మెయిన్ పాడగుట వలన పటమట ఏరియాలకు నీటి సరఫరా చేయు 8 రిజర్వాయర్ల పంపింగ్‌నకు అంతరాయం ఏర్పడినది. ఈ విషయము ప్రభుత్వమునకు నివేదించిన తదుపరి ప్రభుత్వము వారు నిపుణుల కమిటీని నియమించిరి. ప్రస్తుత అవసరములకుగాను 6.00 MGD సామర్థ్యము గల సదరు క్లియర్ వాటర్ సంప్ కమ్ పంపు హౌస్‌ను తాత్కాలికముగా పునరుద్ధరించి 2.50 MGD సరఫరా చేయుట జరుగుచున్నది. ఇంకనూ అవసరమగు నీటిని బోరుల ద్వారా సరఫరా చేయుట జరుగుచున్నది.

జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్. పథకము నందు గంగిరెద్దుల దిబ్బ నందు 46 MLD వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటు 2020వ సంవత్సరము జనాభా అవసరములకు అనుగుణముగా గుణదల మరియు పట్టణ తూర్పు, ఉత్తర భాగముల విస్తరణ ఏరియాలకు సరఫరా చేయు విధముగా నిర్మాణము ప్రారంభించబడి మరియొక 3 నెలలలోగా పూర్తి కాబడు స్థితిలో వున్నది. ప్రస్తుతము రామలింగేశ్వర నగర్ నందు గల 10 MGD క్లియర్ వాటర్ సంప్ కమ్ పంపు హౌస్ నిపుణుల కమిటీ సూచనల ప్రకారము పూర్తి స్థాయిలో పునరుద్ధరణకు కనీసము 6 నెలల కాల వ్యవధి అవసరమై యుండును. అందువలన గంగిరెద్దుల దిబ్బ నందు 46 MLD వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటు నుండి రామలింగేశ్వరనగర్ నందు గల 10 MGD జోనల్ రిజర్వాయర్లకు ప్రత్యామ్నాయ నీటి సరఫరా చేయవలసిన ఆవశ్యకత కలదు. అందు నిమిత్తము 700 ఎమ్.ఎమ్. దయామీటర్ నుండి 600 ఎమ్.ఎమ్. డయామీటర్ వరకు ఒక గ్రావిటీ డి.ఐ. పైపు లైను చేయవలసియుండును. ఇందువలన హఠాత్తుగా నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడినప్పుడు ఈ పైపు లైను ద్వారా గాని మరియు 10 MGD

జోనల్ రిజర్వాయర్లకు గల పి.ఎస్.సి. పంపింగ్ మెయిన్ ద్వారా గాని నీటి సరఫరాకు అంతరాయం లేకుండా సరఫరా చేయవచ్చును.

ఈ పని అనగా 700 ఎమ్.ఎమ్. డయామీటర్ నుండి 600 ఎమ్.ఎమ్. డయామీటర్ వరకు ఒక గ్రావిటీ డి.ఐ. పైపు లైను వేయవలసిన ఆవశ్యకత దృష్ట్యా 2010-11 SSR ప్రకారము అంచనాలు తయారు చేయబడిన అంచనా విలువ రూ.1254.66 లక్షలు మంజూరు చేయవలసినదిగాను, ఈ మొత్తములో రూ.250.00 లక్షలు కౌన్సిల్ వారి తీర్మానము నెం.1/344, ది.3-3-2010 యందు "రిజర్వాయర్ల నిర్మాణము మరియు నీటి సరఫరా మెరుగుపరుచుటకు" బడ్జెట్ 2010-2011, 04 A క్యాపిటల్ ఖర్చు, పేజి నెం.6 నందు కేటాయించిన రూ.2,50,00,000/-ల నుండి ఖర్చు చేయుటకు మరియు మిగిలిన మొత్తము రూ.1,005.00 లక్షలు 2011-12 బడ్జెట్ అంచనాలలో చూపుటకు, కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు నోటు చదవడమైనది.
(Rc.EE3-161825 / 2010).

6/12- 6వ డివిజన్ గులామ్ మొహిద్దీన్ నగర్ కొండ ప్రాంతము నందు ది.30-08-2010 తేది సాయంత్రం హఠాత్తుగా కొండ చరియలు విరిగిపడుటచే అచ్చట గల 455 కిలోలీటర్ల కెపాసిటీ గల మంచినీటి రిజర్వాయరు పూర్తిగా ధ్వంసమైనది.

మంచి నీటి సరఫరా అంతరాయము లేకుండా అచ్చట డైరెక్టు పంపింగ్ ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాటు్ల చేయడమైనది.

కొండ ప్రాంతమునకు డైరెక్టు పంపింగ్ ద్వారా మంచినీటి సరఫరా వలన, అసమాన పంపింగ్ మరియు ఆర్థిక నష్టము కలుగకుండా, రిజర్వాయరు పున: నిర్మించవలసిన ఆవశ్యకత దృష్ట్యా, ప్రస్తుత భావి అవసరములకు అనుగుణంగా 750 కిలోలీటర్లు జి.ఎల్.ఎస్.ఆర్. నిర్మించుటకుగాను 2010-11 ఎస్.ఎస్.ఆర్. ప్రకారము తయారు చేయబడిన అంచనా విలువ రూ.87.25 లక్షలు మంజూరు చేయగలందులకు ప్రతిపాదన ఆమోదము కోరుచూ కౌన్సిల్ వారి ముందుంచడమైనది. ఈ మొత్తమును RBE 2010-11 నందు చూపబడును. (ఆర్.సి.ఇఇ-3-148602/10)

7/13- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో బస్సు ప్రయాణీకులు బస్ షెల్టర్ లేక వర్షము మరియు వేసవి కాలము నందు ఇబ్బంది పడుచున్నారు. ఈ విషయముపై బస్ షెల్టర్ నిర్మించు దాతల కొరకు నగరపాలక సంస్థచే పత్రికా చేయబడినది. ఈ ప్రకటన చూసి శ్రీ వి.వెంకటరత్నం, రిటైర్డు టీచర్, టీచర్స్ కాలనీ, పటమట గారు తమ కుమార్తె శ్రీమతి వీరపనేని మాధవి, (ఎక్స్-లెక్చరర్, స్టెల్లా కాలేజీ) దురదృష్టవశాత్తు గ్యాస్ సిలెండర్ పేలి కువైట్‌లో మరణించినందున వారి జ్ఞాపకార్థము ఈ క్రింది పేర్కొన్న ఏదైనా ప్రదేశములలో తమ స్వంత నిధులతో "బస్ షెల్టర్" నిర్మించుటకు అనుమతి కోరినారు.

1. ఫన్‌టైమ్స్ & సాయిబాబా గుడికి ఎదురు రోడ్డు జంక్షను రోడ్డు వద్ద, లేదా
2. ఫన్‌టైమ్స్ రోడ్డు వద్ద, అనగా సిల్వర్ స్పూన్ హోటల్ ప్రక్కన.

అందుపై 2వ పాయింటులో వివరించిన స్థలము ప్రయాణీకులకు మరియు వాహనముల రాకపోకలకు అంతరాయము లేకుండా అనువైన ప్రదేశమైనందున సదరు స్థలములో అనగా "ఫన్‌టైమ్స్ రోడ్డు సిల్వర్ స్పూన్ హోటల్ ప్రక్కన", శ్రీ వి.వెంకటరత్నం గారికి తమ కుమార్తె "శ్రీమతి వీరపనేని మాధవి" పేరుతో తమ స్వంత నిధులతో కార్పోరేషన్ వారి డిజైన్ ప్రకారము బస్ షెల్టర్ నిర్మించుటకు అనుమతించుట జరిగినది. అందుపై శ్రీ వి.వెంకటరత్నం గారు తమ కుమార్తె జ్ఞాపకార్థము బస్ షెల్టర్‌ను కార్పోరేషన్ వారి డిజైన్ ప్రకారము స్వంత నిధులతో నిర్మించుట జరిగినది.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఫన్‌టైమ్స్ రోడ్డులో గల ప్రయాణీకుల సౌకర్యమును దృష్టిలో పెట్టుకొని సదరు బస్ షెల్టర్‌ను తమ స్వంత నిధులతో నిర్మించుటకు శ్రీ వి.వెంకటరత్నం గారికి అనుమతి ఇచ్చిన విషయములో కమీషనరు గారు తీసుకున్న చర్యలను రాటిఫై చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.EE3-164945/2010).

8/14 - కేంద్ర ప్రభుత్వం జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం. ప్రాజెక్టు నందు విజయవాడ నగరపాలక సంస్థ బి.ఆర్.టి.యస్. ప్రాజెక్టు అమలు చేయుటకు రూ.152.64 కోట్లు మంజూరు చేసియున్నారు. రాష్ట్ర ప్రభుత్వము జి.ఓయం.ఎస్.నెం.564 యం.ఎ, ది.09-05-2001 నందు పరిపాలనా మంజూరు యిచ్చియున్నారు.

ఈ కారిడార్ 15.50 కి.మీ పొడవు, వెడల్పు 30 మీటర్లు వరకు కలిగి, 40 బస్ స్టాప్‌లు, 21 ఫీడరు రోడ్లు, 17 జంక్షన్లుతో అభివృద్ధి పనులను చేపట్టబడినవి. పనులు వివిధ దశలలో చురుకుగా జరుగుచున్నవి.

ఈ కారిడార్ మహాత్మాగాంధి రోడ్డు, నేషనల్ హైవే, ఏలూరు రోడ్డు పడవలరేవు రోడ్డు వరకు, సత్యనారయణపురం రైల్వే రోడ్డు, సి.కె.రెడ్డి రోడ్డు మరియు జి.ఎస్.రాజు రోడ్ల అభివృద్ధి చేపట్టడమైనది. ఈ రోడ్లతో పాటు ఫీడరు కారిడార్ అయినటువంటి మధిరానగర్ నుండి సింగ్‌నగర్ లోని పైపుల కంపెని రోడ్డు వరకు పనిని చేపట్టబడినవి. మరియు రైవస్ కాలువ పై మధురానగర్ వద్ద వంతెన, ఏలూరు కాలువ పై మరియు బుడమేరుపై మధురానగర్ వద్ద వంతెనలు చేపట్టబడి నిర్మాణ దశలో ఉన్నవి.

ఇదియునుగాక సింగ్‌నగర్ వద్ద రైల్వే లైన్ల క్రింద రోడ్డు అండర్ బ్రిడ్జి (RUB), కృష్ణలమ్మ ఫైర్‌స్టేషన్ వద్ద సబ్‌వేను నిర్మించుటకు తగు చర్యలు తీసుకొనుట జరుగుచున్నవి. ది.02-06-2010న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు మెమో.నెం.8162/UBS/2010M.A నందు మంజూరు చేసిన బి.ఆర్.టి.ఎస్ ప్రాజెక్టు అధనముగా చేపట్టబడిన పనులతో రివైజ్డ్ డి.పి.ఆర్ ను తయారు చేసి పంపవలసినదిగా కోరియున్నారు. పైన తెలిపిన పనులను రివైజ్డ్ డి.పి.ఆర్. నందు పొందుపరచి, ఆమోదము పొందిన రూ.152.64 కోట్లకు లోబడి తయారు చేయబడి ఆమోదము కొరకు పంపడమైనది. ప్రస్తుతము CSMC, JNNURM New Delhi వారి ఆమోదము కొరకు ఫైనల్ స్టేజిలో ఉన్నది. ది.20-12-2010 సమావేశము నందు నివేదికను అధ్యాయనము చేసిన, officer on Special Duty, MOUD గారు లేని కారణముగా తదుపరి సమావేశమునకు వాయిదా వేసినారు. దీని అప్రైజల్ రిపోర్టు పరిశీలానార్ధము పొందుపరచడమైనది.

రైవస్ కాలువ పై మధురానగర్ గేటు వద్ద నిర్మాణములో ఉన్న నాలుగు లైన్ల వంతెనను ఆరు లైన్ల వంతెనగా మార్చుట సాంకేతికముగా మరియు ఆర్థికముగా లాభదాయకమని ఈ క్రింది పొందుపర్చిన వివరములు ద్వారా తెలియపర్చడమైనది.

- పాలఫ్యాక్టరీ వద్ద రైల్వేట్రాకు పై ROB నిర్మాణము తరువారు అనూహ్యముగా ఊహించిన దాని కన్న ట్రాఫిక్ పెరిగినది.
- BRTS కారిడార్ లోని సత్యనారయణపురం నందు తొలగించిన రైల్వే ట్రాకు స్థానములో క్రొత్తగా చేసిన రోడ్డు నిర్మాణము వలన అనూహ్యముగా ట్రాఫిక్ పెరుగుట వలన.
- ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణము తరువాత కారిడారులోని ఈ బ్రిడ్జి NH-5 ను NH-9 ను అనుసంధానము అగుట వలన ట్రాఫిక్ మళ్లింపు జరిగి వాహన పరిమాణము పెరిగినది.

- BRTS నకు డెడికేటెడ్ కారిడార్ ఇచ్చుచూ, మిగతా వాహనములకు తగిన లైన్లకు ఇవ్వవలెనన్న ఆరు లైన్లు బ్రిడ్జి అవసరముగా CTTS రిపోర్టు సిఫార్సు చేయుట జరిగినది.
- సదరు పనిని 2008-09 సంవత్సరపు SSR ప్రకారము అదనపు లైన్లు నిర్మించుట వలన వ్యయము తగ్గును.

ఈ పని M/s.Contec Syndicate Pvt. Ltd., Hyderabad వారికి అగ్రిమెంట్ నెం.100/2008-09, తేది.28-02-2009 ద్వారా రూ.14.76 కోట్లకు అప్పగించుట జరిగినది. ఈ బ్రిడ్జికి సంబంధించిన కీలకమైన పనులను పూర్తి చేయబడినవి. ఈ పనిని ఆరు లైన్లగా మార్చవలెనన్న ప్రస్తుతము జరుగుచున్న పనులకు మార్పు చేసి ఆరు లైన్లగా ఏక కట్టడముగా అనుసంధానించవలసి యున్నందున సదరు పనిని కంటిజెంట్ వర్కుగా అదే కాంట్రాక్టరుతో పని చేయుంచవలసియున్నది. కావున ఈ పనిని 2008-09 సంవత్సరపు SSR ప్రకారము రూ.7.28 కోట్లు అగును అని అంచనా వేయుట జరిగినది. ఈ సంస్థ వారు దీనికి సంబంధించిన అదనపు పనులను రూ.7.28 కోట్లుకు పూర్తి చేసి అప్పగించుటకు అంగీకరించుయున్నారు మరియు BRTS కారిడార్ మొత్తం 15Kms. ప్రారంభించుటకు గాను ఈ బ్రిడ్జి నిర్మాణము చాలా అత్యాఅవసరమై ఉన్నది. అంతే కాకుండా, రైవస్ కెనాల్ మరమ్మత్తుల నిమిత్తం జనవరి 2011 వరకు మూసివేయబడి, నీటిపారుదల ఆపివేసినందువలన 6 లైన్లకు సంబంధించిన ఫిల్లర్స్ నిర్మాణం, అత్యవసరంగా చేపట్టవలసి ఉన్నది. లేనిచో BRTS ప్రాజెక్టు కాలాతీతం అయి, బడ్జెట్టు అంచనాలు రెండు రెట్లు పెరుగును. ఇది ఇపుడు చేపట్టని ఎడల ప్రజల సౌకర్యార్థం వినియోగంలోకి తెచ్చుట వీలు పడదు. ఇది పూర్తిగా విజయవాడ పట్టణ ప్రజల కొరకు ప్రజా రవాణా వ్యవస్థ మెరుగు పడుటయేగాక, ఇది ప్రజాశ్రేయస్సు దృష్ట్యా ఈ నిర్ణయం అవసరం అయి ఉన్నది.

కావున కేంద్ర ప్రభుత్వ CSMC ఆమోదము మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదమునకు ముందస్తుగా ఈ పనులను M/s.Contec Syndicate Pvt. Ltd., Hyderabad వారికి సదరు నాలుగు లైన్ల బ్రిడ్జిను ఆరు లైన్ల బ్రిడ్జిగా మార్చుటకు అగు అదనపు మొత్తము రూ.7.28 కోట్లతో కంటిజెంటు వర్కుగా అప్పగించుటకు మరియు పనులు కొనసాగించుటకు కౌన్సిలు వారి ఆమోదము కోరుచూ కౌన్సిలు వారు ముందుంచడమైనది. ఆమోదము పిదప, కౌన్సిల్ తీసుకున చర్యను, ర్యాటిఫికేషన్ కొరకు ప్రభుత్వం వారికి సమర్పించవచ్చును.

(Rc.No.EE6-96597/2007)

9/15- ది.15-12-2010 తేది గల తన దరఖాస్తు నందు డా.పి.వి.రమణ మూర్తి గారు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆంధ్రా హాస్పటల్ వారు ఆరోగ్యశ్రీ పథకము క్రింద పేదలకు సేవలు అందిచుటకు గాను ప్రస్తుతము ఉన్న హాస్పటల్ నందు సదుపాయము సరిపోనందున పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు గాను హాస్పటల్ ను మరిన్ని సదుపాయములతో విస్తరణ చేయవలసి ఉన్నది. అందు నిమిత్తం ప్రస్తుతము సి.వి.ఆర్.కాంప్లెక్సు ఆవరణలో గల హాస్పటల్ బ్లాకు ప్రక్కన మూడు బ్లాకులపై గల సుమారు 1,500 చ.అ. ఖాళీ స్థలము (Roof Space) లీజు పద్ధతిపై తమకు కేటాయించవలసినదిగాను, సదరు స్థలము నందు తమ సొంత ఖర్చులతో సుమారు రూ.4.50లక్షలు చెల్లించగలమని, ప్రతి మూడు సంవత్సరములకు అద్దె పై 10% పెంపుదల చేయవలసినదిగాను కోరియున్నారు. నగరపాలక సంస్థ వారు నిర్ణయించిన ప్రకారము ఒక

సంవత్సరము అద్దెను అడ్వాన్సుగా చెల్లించగలమని తెలియజేయుచూ తమ హాస్పటల్ విస్తరణకు సహకరించవలసినదిగా కోరినారు.

ప్రస్తుతము సి.వి.ఆర్ కమర్షియల్ కాంప్లెక్సు నందు ఈ క్రింది విధముగా నిర్మాణములు కలవు.

| నిర్మాణము | ఆమోదించబడిన డిజైన్ | ప్రస్తుతము నిర్మాణము చేసినది |
|---|---|---|
| ఆడిటోరియం | C+GF+F1 | C+GF+F1 |
| షాపులు | C+GF+F1+F2+F3+F4 | C+GF |
| హాస్పటల్ బ్లాకు (ఆంధ్ర హాస్పటల్స్) | C+GF+F1+F2+F3+F4 | C+GF+F1+F2+F3 |
| హోటల్ బ్లాక్ (సత్యభామ) | C+GF+F1+F2+F3+F4 | C+GF |

ప్రస్తుతము షాపుల బ్లాకు మరియు హోటల్ బ్లాకు గ్రౌండు ఫ్లోర్ మాత్రమే నిర్మించ బడినందున సదరు బ్లాకులపై సుమారుగా 15,235.83 చ.అ స్థలము ఖాళీగా ఉన్నందున ఇంజనీరింగ్ శాఖ వారి రిమార్కుల ప్రకారము సదరు బ్లాకులపై ఇంకను 4 అంతస్థుల వరకు నిర్మాణము చేసుకొను అవకాశము కలదు.

కావున నగరపాలక సంస్థ ఆర్ధిక పరిస్థితుల దృష్ట్యా పెట్టుబడి హెచ్చు మొత్తములో ఖర్చు చేయనవరము లేకుండా ఆసక్తి కనపరచిన (Expression of interest) డా.పి.వి రమణమూర్తి గారికి సి.వి.ఆర్ కాంప్లెక్సు నందు గల హోటల్ మరియు షాపుల బ్లాకుల పై గల 15,235.83 చ.అ స్థలమును బి.ఓ.టి (Built, operate & transit) పద్ధతిపై లీజుకు కేటాయించుటకు సంవత్సరపు అద్దె రూ.15లక్షలుగా నిర్ణయించుచూ ప్రతి మూడు సంవత్సరములకు ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి 33 1/3% అద్దె పెంపుదల చేయుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(N1-165774/2010)

10/16 - విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన కోర్టు కేసులు హైదరాబాదు నందు గల హైకోర్టు మరియు ఆంధ్రప్రదేశ్ పరిపాలనా ట్రిబ్యునల్ మరియు ఇతర లీగల్ సంస్థలందు వాదించుటకుగాను ప్రస్తుతము ఉన్న శ్రీమతి జి.ఝాన్సీ, స్టాండింగ్ కౌన్సెల్ వారి పదవీ కాలము ది.12-06-08తో ముగిసినందున క్రొత్త స్టాండింగ్ కౌన్సెల్‌ను నియమించు నిమిత్తము ప్రభుత్వము వారిని కోరడమైనది.

అందుపై ప్రభుత్వము వారు శ్రీమతి జి.ఝాన్సీ, అడ్వకేట్ గారిని స్టాండింగ్ కౌన్సెల్‌గా తిరిగి పునర్నియామకము చేయుచూ ది.12-06-08 నుండి మూడు సంవత్సరములు లేక ఆమెను సర్వీస్ నుండి తొలగించు వరకు ఏది ముందైతే అది వర్తించులాగున ఉత్తర్వులు జారీ చేసిన జి.ఓ.ఆర్.టి. నెం.1939, తేది.4-11-2010ను రికార్డుచేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (ఆర్.సి.ఎల్.3-44907/04).

11/17- ప్రభుత్వము వారు జారీ చేసిన జి.ఓ. యం.యస్. నెం.356, ఫైనాన్స్ (P.C.-I) డిపార్టుమెంటు, ది.6-12-2010 నందు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు నగరపాలక సంస్థల ఉద్యోగులకు కరువు భత్యము రివైజుడ్ పే స్కేల్సు 2005 నందు 73.476% నుండి 88.548% వరకు, రివైజుడ్ పే స్కేల్సు 2010 నందు 16.264% నుండి 24.824% వరకు మూల వేతనముపై ది.1-7-2010 నుండి పెంచుతూ ది.1-7-2010 నుండి 30-11-2010 వరకు ప్రావిడెంటు ఫండు ఖాతాలో జమ చేయుటకు మరియు

డి.1-12-2010 నుండి జీతముతోపాటు చెల్లించుటకు జారీ చేసిన జి.ఓ.ను రికార్డు చేయు నిమిత్తముగా వుంచడమైనది. (ఆర్.సి.సి1-111204 / 2010).

12/18-గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ. యం.యస్. నెం.358, ది.09-12-2010 నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ 16.264% నుండి 24.824% వరకు పెంచుతూ, అరియర్సు ది.1-7-2010 నుండి ది.30-11-2010 వరకు జనవరి-2011లో చెల్లించబడు డిసెంబరు-2010 నెల పింఛనుతోపాటు చెల్లించవలసినదిగా సూచించడమైనది.

కావున గవర్నమెంటు వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.358, ది.9-12-2010 నందు సూచించినట్లు డియర్‌నెస్ రిలీఫ్ విజయవాడ నగరపాలక సంస్థలోని సర్వీసు పింఛనుదార్లకు వర్తింప చేయుటకుగాను అనుమతి కొరకు మరియు రికార్డు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.సి11-16603 / 2006).

13/19- విజయవాడ నగరపాలక సంస్థ నందలి ప్రస్తుతము నడుపుచున్న పాత కబేళ యందు వ్యర్థపదార్థములు శాస్త్రీయంగా నిర్వహించబడలేదనియు మరియు రక్తముతో కలిసినటువంటి వ్యర్థములను ఎఫ్లూయంట్ ట్రీట్‌మెంటు ప్లాంటు ద్వారా ట్రీట్ చేయుట కాకుండా కాలువలోనికి వదిలి వేయుటవలన భూగర్భ జలములు కలుషితమగును మరియు చుట్టు ప్రక్కల నివాసితుల ఆరోగ్యమునకు భంగము కలుగునని పలుమార్లు నోటీసులు ఇచ్చియున్నారు. అందువలన త్వరితగతిన కొత్తగా నిర్మించినటువంటి ఆధునిక కబేళా నిర్వహణ చేయుటకు కౌన్సిల్ వారి తీర్మానము నెం.278, తేది.02-07-2010 నగరపాలక సంస్థ కమీషనరు గారికి అనుమతి ఇచ్చినారు.

కావున విజయవాడ నగరపాలక సంస్థలోని పాత కబేళ ఆవరణలో కొత్తగా ఆధునిక సదుపాయములతో నిర్మించినటువంటి కబేళాను నడుపుటకుగాను పబ్లిక్ మరియు ప్రైవేటు భాగస్వామ్యంతో బి.ఓ.టి పద్ధతిపై నిర్వహించుటకుగాను ఔత్సాహికులు అయిన పార్టీల నుండి ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ కోరుటకుగాను కౌన్సిల్ వారి అనుమతి కోరడమైనది.
(Rc.F4-127867/07).

14/20 - విజయవాడ నగరములో సాలిడ్‌వేస్టు మేనేజ్‌మెంటు రూల్సు అమలు పరచుట వలన చెత్త నిర్వహణ ఖర్చులు అనూహ్యంగా పెరిగినందున సదరు చెత్త నిర్వహణ వ్యయమును రాబట్టుటకు యూజర్ చార్జీలను 21,053 వ్యాపార సంస్థల నుండి రూ.3,98,00,000 మరియు 1,57,214 గృహముల నుండి రూ.4,14,00,000 సంవత్సరమునకు రాబట్టుటకు నిర్ణయించబడినది. అందుపై ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన ఉత్తర్వులు జీ.ఓ.ఆర్.టి. నెం.973, MA & UD (H1) Dept., తేది.21-8-2010 ప్రకారము యూజర్ చార్జీలు వసూలు చేయుటకు నిర్ణయించబడినది.

అందుపై ది.16-12-2010 గల మోమో నెం.16048/H1/2009 MA & UD (H1) Dept., వారిచే సదరు యూజర్ చార్జీల ప్రతిపాదనలను తదుపరి ఉత్తర్వులు ఇచ్చునంత వరకు నిలుపుదల చేయవలసినదిగా జారీ చేయబడిన ఉత్తర్వులు కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది. (Rc.F2-163019/2008).

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు

ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

15/21 – విజయవాడ నగరపాలక సంస్థ నందు సుమారు 10,00,000 జనాభా కలిగి యున్నది. ప్రజలందరికి రక్షిత మంచి నీరు సరఫరా చేయబడుచున్నది. నగరపాలక సంస్థ మంచినీటి సరఫరా నిమిత్తము ఈ క్రింది విధముగా సంవత్సర ఆదాయం, వ్యయములోటు ఉన్నవి. ప్రస్తుతము నీటి సరఫరా నిమిత్తము ఆదాయమునకు మించి అదనముగా ఖర్చు అగుచున్నది.

| వ.నెం. | సంవత్సరం | ఆదాయము రూ. | వ్యయము రూ. | లోటు | | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| | | | | రూ. | శాతం | |
| 1 | 2004-05 | 88828924 | 96899226 | 8070302 | 9.09 | |
| 2 | 2005-06 | 74488956 | 103616487 | 29127531 | 39.10 | |
| 3 | 2006-07 | 84557256 | 119350274 | 34793018 | 41.15 | |
| 4 | 2007-08 | 77505608 | 112925753 | 35420145 | 45.70 | |
| 5 | 2008-09 | 72586460 | 122500000 | 49913540 | 68.76 | |
| 6 | 2009-10 | 98313100 | 142997850 | 44684750 | 45.45 | |
| 7 | 2010-11 | 10,00,00,000 | 1600,00,000 | 600,00,000 | 60% | అంచనా |

పట్టణమునందు నీటి సరఫరా అభివృద్ధి నిమిత్తము జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం. పథకమునందు రిజర్వాయర్లు, పంపింగ్ లైన్లు, డిస్ట్రిబ్యూషన్ లైన్లు క్రొత్తగా ఏర్పాటు చేసి నీటి సరఫరా అభివృద్ధి చేయడమైనది. మంచి నీటి సరఫరా ఆదాయమునకు ఖర్చు నకు వ్యత్యాసము 2009-10 నందు 4.46 కోట్లు కలదు. అనగా 45.45% ఆదాయమునకు మించి ఖర్చు అగు చున్నది. మరియు ప్రతి సంవత్సరము ఈ లోటు పెరుగుచున్నది.

సదరు వ్యత్యాసమును తగ్గించుటకు ఈ క్రింది విధముగా నీటి సరఫరా రేట్లు మార్పు చేయుటకు ప్రతిపాదించడమైనది.

## 1. గృహావసరముల ట్యాప్ రేట్లు

| వరుస నెం. | అర్ధ సంవత్సర ఇంటి పన్ను | అసెస్మెంట్ల సంఖ్య | ప్రస్తుత ట్యాప్ కనెక్షన్ల సంఖ్య | ప్రస్తుత టారీఫ్ (రూ. లలో) | ప్రతిపాదిత టారీఫ్ (రూ. లలో) | టారీఫ్ | సంవత్సర ఆదాయ అంచనా (రూ. లలో) |
|---|---|---|---|---|---|---|---|
| 1 | <175 | 60990 | 34086 | 50 | **70** | 20 | 28632240 |
| 2 | 176-300 | 17646 | 11336 | 80 | **100** | 20 | 13603200 |
| 3 | 301-400 | 10388 | 6362 | 80 | **120** | 40 | 9161280 |
| 4 | 401-600 | 17807 | 8823 | 80 | **120** | 40 | 12705120 |
| 5 | 601-1000 | 24614 | 10291 | 80 | **160** | 80 | 19758720 |
| 6 | 1001-2000 | 20525 | 10150 | 80 | **200** | 120 | 24360000 |
| 7 | 2001-5000 | 11770 | 6437 | 80 | **200** | 120 | 15448800 |
| 8 | 5001-10000 | 3893 | 1321 | 80 | **240** | 160 | 3804480 |
| 9 | >10001 | 3319 | 499 | 80 | **240** | 160 | 1437120 |
| 10 | TOTAL | **170952** | **89305** | | | | **128910960** |

## 2. నీటి మీటర్ల రేట్లు

| వ.నెం. | కేటగిరీ | ప్రస్తుత టారీఫ్ (రూ. లలో) | ప్రతిపాదిత టారీఫ్ (రూ. లలో) |
|---|---|---|---|
| | **గృహ అవసారముల మీటర్లు** | | |
| 1 | మొదటి 3000 లీటర్లకు | రూ.100.00 | మార్పు లేదు. |
| 2 | 3000 లీటర్ల పైన | రూ.100.00 + 8.25 ప్రతి అదనపు 1000 లీటర్లకు | మార్పు లేదు. |
| | **వ్యాపార, వాణిద్య భవనముల మీటర్లకు** | | |
| 1 | 3000 లీటర్ల నుండి 25,000 లీటర్ల వరకు | రూ.100.00 + 15.75 ప్రతి అదనపు 1000 లీటర్లకు | మార్పు లేదు. |
| 2 | 25,000 లీటర్ల నుండి 50,000 లీటర్ల వరకు | రూ.100.00 + 18.40 ప్రతి అదనపు 1000 లీటర్లకు | మార్పు లేదు. |
| 3 | 50,000 లీటర్ల పైన | రూ.100.00 + 21.00 ప్రతి అదనపు 1000 లీటర్లకు | మార్పు లేదు. |

## 3. వాటర్ మీటర్ మరియూ ఇతర సంవత్సర ఆదాయము:-

| Water Meter & Misc. Collections – VMC | | | | | | |
|---|---|---|---|---|---|---|
| Fin. Year | Demand | Colln. | Balance | % of Colln | Misc. Colln. | Tot. Colln. |
| 2004-05 | 29550325 | 28094476 | 1455849 | 95.07 | 721964 | 28816440 |
| 2005-06 | 30213098 | 28988620 | 1224478 | 95.95 | 698131 | 29686751 |
| 2006-07 | 29869171 | 28703072 | 1166099 | 96.10 | 884667 | 29587739 |
| 2007-08 | 28383842 | 27615234 | 768608 | 97.29 | 1443749 | 29058983 |
| 2008-09 | 30017812 | 29016177 | 1001635 | 96.66 | 1034030 | 30050207 |
| 2009-10 | 31026985 | 28877127 | 2149858 | 93.07 | 926196 | 29803323 |
| 2010-11 (upto 23.12.2010) | 20724307 | 14472263 | 6252044 | 69.83 | 1779232 | 16251495 |

సదరు నీటి ట్యాపుల టారీఫు పెంపు వలన రూ.15.89 కోట్లు వార్షిక ఆదాయము వచ్చును. ఈ ఆదాయము ప్రస్తుతము మంచినీటి ఖర్చుకు సరిపోవును.

పై టారిఫ్‌ల మార్పు నివాస గృహములకు మాత్రమే ప్రతిపాదించడమైనది. మీటరు రేట్లు ప్రస్తుతము సరిపడా ఉన్నందున ఏ విధమైన పెంపు ప్రస్తుతము ప్రతిపాదించలేదు.

కావున పై విధముగా నీటి సరఫరా చార్జీలు పెంపుదల చేయుటకు కౌన్సిలు వారి అమోదము కోరడమైనది.

CRc. E11-166525/10)

పు ర ప రి పా ల నా శా ఖ

శ్రీ ఇ.అశోక్ మౌర్య,
మున్సిపల్ సెక్రటరీ ఇన్‌చార్జి మరియు
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి

తేది. 11-01-2011

ఆర్యా,

విషయము : సమావేశములు - కౌన్సిల్ సాధారణ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

ది.23-12-2010 బుధవారము సాయంత్రము గం.5.00 లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

సెక్రటరీ ఇన్‌చార్జి

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు
,, కమీషనరు గారికి

ది.23-12-2010 బుధవారము సాయంత్రము గం.5.00 లకు జరిగిన
కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానములు

| | |
|---|---|
| 1/7 | ధృవపర్చడమైనది. |
| 2/8 | ప్రతిపాదనలోని 5, 6 అంశములు ppp మోడ్‌లో మరియు ఇతర అంశములు ఫేస్డ్ మేనర్ పద్ధతిన చేయుటకు ఆమోదించడమైనది. JNNURM BSUP 190.88 Infrastructure నుండి Electrical shifting charges చేయుటకు ఆమోదించడమైనది. |
| 3/9 | ఆమోదించడమైనది. |
| 4/10 | ఆమోదించడమైనది. |
| 5/11 | ఆమోదించుచూ మిగిలిన ఖర్చు JNNURM/RAY నుండి పొందుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 6/12 | ఆమోదించడమైనది. |
| 7/13 | ఆమోదించడమైనది. |
| 8/14 | ఆమోదించడమైనది |
| 9/15 | హాస్పిటల్ బ్లాక్‌లో అదనపు ఫ్లోర్ BOT పద్ధతిన కట్టుటకు ఆంధ్రా హాస్పిటల్ వారిని కోరుటకు, ఇతర బ్లాక్సులో కమర్షియల్ ప్రొవిజల్ కొరకు EOI పిలుచుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 10/16 | రికార్డు చేయడమైనది |
| 11/17 | రికార్డు చేయడమైనది |
| 12/18 | రికార్డు చేయడమైనది. |
| 13/19 | ఆమోదించడమైనది |
| 14/20 | రికార్డు చేయడమైనది |
| 15/21 | Defer చేయడమైనది |

సం./- ఇ.అశోక్‌మౌర్య,
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ

సం./-పీయూష్ కుమార్,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు//

సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ